ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా
విడి పత్రిక —	రు. 0—55	పైసలు
సంవత్సరమునకు —	రు. 28—60	31—20
ఆరు మాసములకు—	రు. 14—30	15—60
మూడు మాసములకు—	రు. 7—15	7—80

ఉదయం
విజయవాడ
గురువారం
13-6-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 72
పుటలు : 4
వెల : 18 పైసలు

దక్షిణాది రాష్ట్రాలకు ఒకే ఆహార మండలం: ముఖ్యమంత్రి తిరస్కృతి

తాడేపల్లిగూడెం, జూన్ 12 : దక్షిణాది రాష్ట్రాలన్నింటికి కలిపి ఒకే ఆహార మండలం పద్ధతిని పునరుద్ధరించడానికి సంబంధించిన ఎలాంటి ప్రతిపాదన కూడా తమ ప్రభుత్వం అంగీకరించబోదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ స్పష్టంచేశారు.

ఇక్కడ అయిదు లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన పశ్చిమ గోదావరి మిల్లర్ల బియ్యం మిల్లర్ల సంఘ భవనాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

దక్షిణాది రాష్ట్రాలకు ఒకే ఆహారమండలం పద్ధతిని పునరుద్ధరించడం వల్ల రాష్ట్రంలో బియ్యం ధరలు కిలో నాలుగు రూపాయలకు పెరిగి పోగలవని ఆయన అన్నారు.

రాష్ట్రం నుంచి బియ్యం ఎగుమతికి కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రప్రభుత్వం ఒప్పుకోదని ఆయన అన్నారు. కేరళ, మహారాష్ట్రలో కిలో బియ్యం వాలుగు రూపాయలకు అమ్ముతున్నారని, మన రాష్ట్రం నుంచి బియ్యం ఎగుమతికి అనుమతించినా, దక్షిణాది రాష్ట్రాలన్నింటిని ఒకే ఆహార మండలంగా చేసినా ఆ రాష్ట్రాలవారు ఎంతో సంతోషించగలరని ఆయన పేర్కొన్నారు.

పశ్చిమగోదావరి జిల్లామిల్లర్లు తమ దగ్గర ఉన్న బియ్యాన్ని రాష్ట్రంలో తమ యిష్టం వచ్చినచోట విక్రయించుకోవడానికి ప్రభుత్వం అనుమతించగలదని శ్రీ వెంగళరావు చెప్పారు. రైతులకు వారి ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించడం అవసరమని, ఆ విధంగానే పేదప్రజకు సరసమయిన ధరకు బియ్యం లభించడం కూడా అవసరమని ఆయన అన్నారు.

మిల్లర్ల నుంచి రావలసిన బియ్యం లెవీ బకాయాలను ప్రభుత్వం మాఫీచేయడానికి వీలుగా మిల్లర్లు బియ్యాన్ని వచ్చే జనవరి నాటికి జిల్లాలో చౌకడిపోల ద్వారా కిలో రూ 1.45 చొప్పున విక్రయించడానికి సరఫరా చేయాలని ఆయన సూచించారు.

పరిపాలనా సంబంధమయిన లెవీని కూడా మాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమేనని ఆయన అన్నారు.

మిల్లర్లు చెల్లించిన సర్‌చార్జీ మొత్తాలను నెలలోజుల్లోగా వాపసు చేయగలమని ఆయన హర్షధ్వానాలమధ్య ప్రకటించారు. మిల్లర్లు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల గురించి కూడా ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని ఆయన అన్నారు.

జిల్లాలో మిల్లర్లు ప్రభుత్వంతో సహకరించినందుకు ఆయన తన కృతజ్ఞతను తెలియజేస్తూ ఈ సహకారంవల్లనే ప్రభుత్వం జిల్లాలో 1.65 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించగలిగిందని, ఇది జిల్లాకు నిర్ణయించబడిన లక్ష్యాన్ని మించి ఉన్నదని, అంతే కాకుండా రాష్ట్రంలోనే ఇది అధికమని తెలిపారు.

ఇతర రాష్ట్రాలలో మిల్లర్లు అక్కడి ప్రభుత్వాలకు ఇంత చక్కగా సహకరించడం లేదని ఆయన అన్నారు.

—:o:—

లక్నో, జూన్ 12 : ఉత్తరప్రదేశ్‌లో, ఇంతవరకు ప్రభుత్వం 88321 టన్నుల గోధుమ కొనుగోలు చేసినట్లు రాష్ట్ర రాజధానికి అందిన సమాచారం బట్టి తెలియవచ్చింది.



ఢిల్లీ సంతలో రాష్ట్ర ప్రభుత్వ ప్రదర్శన శాల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12 : న్యూఢిల్లీలో జరిగే అఖిలభారత అంతర్జాతీయ వాణిజ్య సంతలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాల్గొంటుంది. నవంబరు 14 నుండి డిశంబరు 13 వరకు జరుగుతుంది.

తన ప్రదర్శనశాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వాణిజ్య సంస్థవారు 20 వేల చదరపు అడుగుల స్థలమును సేకరించారు.

ప్రదర్శనశాల ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వానికి 20 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని తెలుస్తున్నది. పారిశ్రామిక, ఆర్థిక రంగాలలో సాధించిన ప్రగతిని నమూనాల లోను, వస్తువులతోను ప్రదర్శిస్తారు. వాణిజ్యం ఒప్పందాలు, పెంపుదలకు దోహదం చేస్తుంది. రాష్ట్రంలోని పరిశ్రమల వాణిజ్య వర్గాల సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య సంస్థ యీ సందర్భములో కోరుతుంది.

కిసింగర్‌కు సెనెట్ విదేశీ సంబంధాల సంఘం మద్దతు

వాషింగ్టన్, జూన్ 12: అమెరికా సెనెట్‌కు సంబంధించిన విదేశీ సంబంధాల సంఘం సభ్యులు నిన్న విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్‌ను గట్టిగా బలపరచారు. వాటర్‌గేట్ ఉదంతంలో కిసింగర్‌కు కూడా పాత్ర వున్నదంటూ పత్రికలలో ప్రచురితమయిన వ్యాసాల మూలకంగా పదవికి రాజీనామా చేయవద్దని వారు శ్రీ కిసింగర్‌ను కోరారు.

ప్రభుత్వ రహస్య సమాచారం బయటకు ఎలా వెళ్లాడి అవుతుందో కనుగొనే నిమిత్తం అయిదేండ్ల క్రింద పోనులో సంభాషణలను చాటుగా వినడానికి అధికారయుతంగా అనుమతించిన సంఘటనపై తన సాక్ష్యాన్ని, ఇతర సాక్ష్యాలను పర్యాలోకనం చేయవలసిందిగా డాక్టర్ కిసింగర్ చేసిన అభ్యర్థనను ఈ సంఘం ఆమోదించి, పర్యాలోకన ప్రారంభించడానికి ఏకగ్రీవంగా నిర్ణయించింది

న్యాయశాఖ నుంచి కూడా పత్రాలకోసం తమ సంఘం కోరినదని ఈ పత్రాలను తమకు అందజేయడానికి ఆ శాఖ ఇంతవరకు నిరాకరించినదని విదేశీ సంబంధాల సంఘం అధ్యక్షుడు సెనెటర్ విలియం ఫుల్‌బ్రయిట్ చెప్పారు. ఈ పత్రాలు దొంగచాటుగా విన్న టెలిఫోన్ సంభాషణల పూర్తి పాటమని భావించబడుతోంది.

కిసింగర్‌పట్ల నిక్సన్ విశ్వాసం

సాల్జ్‌బర్గ్, జూన్ 12 : తనపై ఆరోపణలు కొనసాగినట్లయితే తాను రాజీనామా చేయగలనని శ్రీ హెన్రీకిసింగర్ నిన్న ఇక్కడ పత్రికాగోష్ఠిలో ప్రకటించిన కొద్దిసేపటికే శ్రీ కిసింగర్‌పట్ల, విశ్వాసం వ్యక్తంచేస్తూ అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ఒక ప్రకటన చేశారు. అమెరికాలోను, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోను శాంతికాముకులయినవారు అంతర్జాతీయ అవగాహనకు విశ్వాసానికి శ్రీ కిసింగర్ చేసిన సేవల గురించి బాగా తెలిసినవారు, శ్రీ కిసింగర్ ప్రతిష్ఠ తెబ్బతినకుండా వుండేందుకు ప్రత్యేకంగా సమర్థించవలసిన అవసరంలేదన్న తన అభిప్రాయంతో ఏకీభవించగలరని తాను ఆశిస్తున్నానని శ్రీ నిక్సన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఈల్‌బర్గ్ వెళ్లడి

1969లో టెలిఫోన్ సంభాషణలను వినే కార్యక్రమముతో తనకు సంబంధం లేదని విదేశాంగమంత్రి డాక్టర్ కిసింగర్ చెబుతున్నప్పటికీ ఆ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి కిసింగర్ సహాయం చేసినట్లు తమకు ఇదమిత్థమైన నిదర్శనం లభించినదని ప్రతినిధుల సభ న్యాయ వ్యవహారాల సంఘం సభ్యుడు శ్రీ జోషువా ఈల్‌బర్గ్ నిన్న వెల్లడించారు.

—:o:—

భారత్‌లో ఈజిప్టు కొత్త రాయబారి

న్యూఢిల్లీ, జూన్ 12 : భారత్‌లో ఈజిప్టు కొత్త రాయబారి శ్రీ జకారియా ఎల్‌ఆదిలీ ఇమామ్ నిన్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి తమ నియామక పత్రాలను సమర్పిస్తూ భారత్ పాదిస్తున్న ప్రగతిని తమ దేశ ప్రజలు ఆసక్తితో గమనిస్తున్నట్లు చెప్పారు.

భారత ఉపఖండంలో మామూలు పరిస్థితి పునరుద్ధరణకు భారత్‌గైకొంటున్న చర్యలను ఈజిప్టు హర్షిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

జాతీయ స్థాయిలో ఏర్పడే కొత్తపార్టీ : స్వతంత్రపార్టీ హర్షం

న్యూఢిల్లీ, జూన్ 12 : జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ పార్టీని ఏర్పాటు చేసుకొనడానికి వీలీనం చెందాలన్న వివిధ పార్టీల సంకల్పం పట స్వతంత్రపార్టీ సాధారణ మండలి హర్షం వ్యక్తం చేసింది. అయితే తాము ఆ పార్టీలో చేరే విషయమై నిర్ణయాన్ని పార్టీ జాతీయ మహాసభకు విడిచిపెట్టింది.

మండలి రెండు రోజుల పాటు ఇక్కడ సమావేశమై మాతృ వర్గం నాయకులు తయారు చేసిన ముసాయిదా కార్యక్రమాన్ని చర్చించింది. జాతీయ మహాసభను సాధ్యమైనంత త్వరలో ఏర్పాటుచేయడానికి పార్టీ అధ్యక్షునకు అధికారం యిచ్చింది.

దీనిలో ఉద్యమం ప్రారంభించిన శ్రీ జయప్రకాశ్‌నారాయణ్‌కు మండలి అభినందిస్తూ, నిజాయితీతో కూడిన నిర్మాణాత్మకమైన సరియైన సమకూర్చుబాటుని ప్రభుత్వాన్ని ప్రజలు సహింపరని అధికార కాంగ్రెసు పార్టీకి హెచ్చరిక చేసింది.

—:o:—

95 లక్షల లోటుతో మేఘాలయ బడ్జెటు

షిల్లాంగ్, జూన్ 12 : కొత్తపన్నులు లేకుండా 1974—75 సంవత్సరపు మేఘాలయ బడ్జెటును నేడు రాష్ట్రశాసన సభకు ఆర్థికమంత్రి శ్రీ లింగ్‌డో సమర్పించారు. బడ్జెటులో 95 లక్షల లోటు వుంది.

రష్యా - భారత్ మైత్రివల్ల ప్రపంచంలో సత్ఫలితాలు

—గ్రోమికో వ్యాఖ్య

మాస్కో, జూన్ 12 : భారతదేశంతో ఫలప్రదమయిన సహకార సంబంధాలు వృద్ధి చేసుకొనడంవల్ల ఆసియాలోను, ప్రపంచంలోనూ కూడా సత్ఫలితాలు కలిగాయని సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో అన్నారు.

"ఈ సంబంధాలు ముఖ్యంగా యిటీవల సంవత్సరాలలో బాగా వృద్ధి చెందడాన్ని బట్టి భారత— సోవియెట్ మైత్రి ఎంత దృఢమైన ప్రాతిపదికపై కొనసాగుతున్నదీ, దానికి ఎంత ఉజ్వలమయిన భవిష్యత్తు ఉన్నదీ విదితమవుతోంది. ఈ సందర్భములో శ్రీ బ్రెజ్నేవ్ భారత యాత్ర వాస్తవికతకు అనుగుణంగా ఉన్నది" అని కూడా శ్రీ గ్రోమికో మొన్న రాత్రి బైలోరస్యా రాజధాని మిన్‌స్క్‌లో ఏర్పాటయిన ఎన్నికల ప్రచార సభలో పూటాడుతూ అన్నారు.

ఆసియా సమిష్టి భద్రతా వ్యవస్థను ఏర్పరచుకోవాలన్న ప్రతిపాదనకు ఇతోధికంగా మద్దతు లభిస్తూండటం అనుకూలమైన అంశాలలో ఒకటని శ్రీ గ్రోమికో తెలిపారు. అలాంటి సమిష్టి భద్రతా వ్యవస్థ ఏర్పాటుకు భారత ఉపఖండంలో మామూలు పరిస్థితులు నెలకొనడం అవసరమన్నారు

జపాన్‌తో సంబంధాలలో ఆశావహమయిన మార్పులు వస్తున్నవని శ్రీ గ్రోమికో అన్నారు. అయితే చైనాను మాత్రం ఆయన నిశితంగా విమర్శించారు "పెకింగ్ విధానాలు ఇదివరలో మామిరిగా ఇప్పుడు కూడా ఆసియాను, ప్రపంచానికి చిక్కులు తెచ్చిపెడుతున్నాయనీ, అవి సోవియెట్ యూనియన్‌కు, సోషలిస్టు రాజ్యాలకు మరింత వ్యతిరేకంగా తయారయ్యాయనీ ఆయన అన్నారు.

ఈ నెల ద్వితీయార్థములో అధ్యక్షుడు శ్రీ నిక్సన్‌తో జరుగనున్న అధినాయక చర్చల గురించి శ్రీ గ్రోమికో ఆశాభావం వ్యక్తం చేశారు.

శ్రీ గ్రోమికో మిన్‌స్క్ నుంచి యు. ఎస్. ఎస్. ఆర్. సుప్రీం సోవియెట్‌కు బయలుదేరి వెళ్తున్నారు. పోలింగ్ వచ్చే ఆదివారంనాడు జరుగుతుంది

—:o:—

రష్యాదాడులనుంచి రక్షణ: అమెరికా సహాయం కోసం చైనా ప్రాకులాట

పారిస్, జూన్ 12 : సోవియెట్ దాడుల నుంచి రక్షణ కోసం చైనా అమెరికా సహాయాన్ని కోరిందని అమెరికా మాజీ ఉపవిదేశాంగమంత్రి శ్రీ యూజీన్‌రోస్టోవ్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

"చైనా సంగతే ఇలా ఉంటే పశ్చిమ ఐరోపా, జపాన్‌ల సంగతేమిటి ? పశ్చిమ ఐరోపా దేశాలు, జపాన్ దీనినుంచి నేర్చుకోవలసిన గుణపాటం సుస్పష్టమే కదా !" అని ఆయన అన్నారు.

50కి పైగా డివిజన్ల పరిమాణంలో ఉన్న సోవియెట్ సైనిక దళాలు చైనా సరిహద్దు మోహరించి ఉన్నందువల్ల చైనా వాషింగ్టన్ సహాయాన్ని కోరిందని ఆయన చెప్పారు.

50 డివిజనులు సోవియెట్ సైన్యం చాలాకాలంగా చైనా సరిహద్దులలో ఉంటోందని, ఇది చాలా ముఖ్యమయిన రాజకీయ సత్యం అని శ్రీ రోస్టోవ్ అన్నారు. ఐరోపాలోగాని మరో చోట గాని ఉద్రిక్తత సడలింపు లేదని, అందుచేత సోవియెట్ యూనియన్ భావి ప్రయత్నాలనుంచి మనం కాపాడుకోవలసి ఉన్నదని ఆయన అన్నారు.

నవ నిర్మాణ సమితి కార్యదర్శి మన్‌కడ్ అరెస్టు

అహమ్మదాబాద్, జూన్ 12 : కిందటి ఆదివారం కంకారియా ఫుట్‌బాల్ ఆటల పైదాలం వద్ద ఒక బహిరంగసభలో ఒక ప్రసంగం చేసిన సందర్భంలో, నవ నిర్మాణ సమితి కార్యదర్శి, శ్రీ ఉమాకాంత మన్‌కడ్‌ని, భారతీ శిక్షాస్మృతి 153 సెక్షను క్రింద నిన్న ఇక్కడ అరెస్ట్ చేశారు. ఆ ప్రసంగం రెచ్చగొట్టేదిగాను, దొమ్మికి దారితీయించగలిగేదిగాను ఉందని పోలీసులు పేర్కొన్నారు

ఆ సభని, ధరల వ్యతిరేక ఆందోళన తిరిగి యీ నగరంలో సాగించాలనే సంకల్పంలో, నవనిర్మాణ సమితివారు ఏర్పాటు చేశారు

తెలంగాణాలో ఇప్పటికీ ఆంధ్ర ప్రాంతం వారి నియామకం: ఎన్. జి. ఓ. స్థాయీ సంఘం నిరసన

హైదరాబాద్, జూన్ 12 : ఆరుఅంశాల పథకం తరువాత యిప్పుడు గూడా తెలంగాణా ప్రాంతంలో కొన్ని నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలలో ఆంధ్రప్రాంతం వారిని నియమిస్తున్నారనీ, తెలంగాణా ప్రాంతంలోని నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలలో నియమించటానికి కొంతమంది జిల్లాకలెక్టర్లు ఆంధ్రప్రాంతంలోని ఎంప్లాయిమెంటు ఎక్చేంజిల నుండి అభ్యర్థులను రప్పిస్తున్నారనీ తెలంగాణా ఎన్. జి. ఓలసంఘపు స్థాయీ సంఘం ఆరోపించింది.

స్థాయీ సంఘం యీ నెల 9వ తేదీన జరిపిన సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో ఆంధ్రప్రాంతానికి చెందిన మొదటి రెండవ స్థాయి గెజిటెడ్ అధికారులను ప్రభుత్వం తాను లోగడ ప్రకటించిన విధానానికి విరుద్ధంగా యిప్పుడు తెలంగాణాకు బదిలీ చేస్తున్నదని విమర్శించారు.

పై కారణాలవల్ల తెలంగాణా ఉద్యోగుల రక్షణకు ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు తప్ప వేరే మార్గం లేదని తాము భావిస్తున్నట్లు స్థాయీ సంఘం స్పష్టం చేసింది.

స్థాయి సంఘం చేసిన తీర్మానాలను తెలంగాణా ఎన్. జి. ఓ. సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజకృష్ణారెడ్డి నేటి ఉదయం విలేకరులకు విడుదల చేశారు.

ప్రభుత్వం సబ్సిడీ యిచ్చి 1969 నాటి ధరలకు వస్తువులను సరఫరా చేయాలని కూడా మరొక తీర్మానంలో స్థాయీ సంఘం కోరింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఒకేరకమైన వేతనాల స్కేళ్ళు వుండాలని కూడా స్థాయీ సంఘం ఒక తీర్మానంలో కోరింది. వృత్తి విద్యమండి రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను మినహాయించాలని గూడా స్థాయీ సంఘం కోరింది.

—:o:—

కాకినాడ మున్సిపాలిటీ ప్రత్యేకాధికారిగా వరప్రసాదరావు

కాకినాడ, జూన్ 12 : ఎం. ఎస్. వరప్రసాద్‌రావు నిన్న కాకినాడ మున్సిపాలిటీ ప్రత్యేకాధికారిగాను, మున్సిపల్ కమీషనర్‌గాను పదవీ స్వీకారం చేశారు.

మున్సిపల్ ఇంజినీర్ శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు ఇంతవరకు అదనపు బాధ్యతలను నిర్వహించారు.

శ్రీ వరప్రసాదరావు ఇదివరలో విజయనగరం మునిసిపాలిటీకి మున్సిపల్ కమీషనర్‌గాను ప్రత్యేకాధికారిగాను పనిచేశారు.

—:o:—

ఫిలిప్పీన్స్‌లో తుఫాను: 40 మంది మృతి

మనిలా, జూన్ 12 : మొన్న ఫిలిప్పీన్స్‌లో తుఫానువచ్చి కనీసం 40 మంది మరణించారనీ, వేలాది స్థెర్లింగ్‌విలువచేసే ఆస్తి నష్టమైనదనీ రెడ్‌క్రాస్ సంస్థ నిన్న తెల్పింది

మృతులలో తొమ్మిదిమంది మనిలాకు 360 కిలోమీటర్ల దూరంలోనికటాండువానెస్ ద్వీపవాసులు. మట్టిపెళ్ళలు విరిగి పడటం వల్లను, వరదల వల్లను వారు చనిపోయారు.

—:o:—

లోకపాల్ నియామకానికి వెంటనే శాసనం : రంగా విజ్ఞప్తి

నిడుబ్రోలు, జూన్ 12 : లోక్‌పాల్ నియామకానికి శాసనం చేయడంలో జాప్యం చేయవలదని శ్రీ ఎన్. జి. రంగా నిన్న కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పశ్చిమబెంగాల్ సంస్థితిపర్యంలోని తన సహచరులపై అవినీతి ఆరోపణల గురించి దర్యాప్తు జరిపేందుకు ఒక సంఘాన్ని నియమించాలన్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదన పట్ల శ్రీ రంగా హర్షం వెలిబుచ్చారు.

గుడివాడ అగ్నిబాధితులకు రు. 20 వేలు: ముఖ్యమంత్రి నిధి నుంచి మంజూరు

గుడివాడ, జూన్ 12 : గుడివాడలో ఈ నెల 8 న సంభవించిన ఘోరమైన అగ్నిప్రమాదంలో నిర్వాసితులైన పౌరులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి ఉదయం పరామర్శించారు. అగ్నిబాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి నిధి నుంచి రు 20 వేలు విరాళంగా ఇచ్చారు. ఇండ్లను పోగొట్టుకున్నవారు తిరిగి గృహాలను నిర్మించుకునేందుకు రు 3 లక్షలు విలువ గల సిమెంటు రేకులను ఋణరూపంలో వారం రోజులలోగానే సరఫరా చేయగలమని కూడా ఆయన వాగ్దానం చేశారు. ప్రధాని నిధినుంచి విరాళం సేకరణకు కూడా ప్రయత్నించగలమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

—:o:—

తిరుపతి, జూన్ 12 : యుగోస్లావియా పీపుల్స్ మధ్య దౌత్య సంబంధాలు మామూలు స్థాయికి పునరుద్ధరించబడినవని, యుగోస్లావియా అధికారులు ప్రకటించారు. ఈ రెండు దేశాల మధ్య 1948లో దౌత్య సంబంధాలు తెగిపోయినవి.

2½ లక్షలమంది రైల్వే సిబ్బంది సర్వీసు విచ్ఛిత్తి

న్యూఢిల్లీ, జూన్ 12 : మే నెలలో జరిగిన రైల్వే సమ్మె ఫలితంగా తొమ్మిదివేల మంది రైల్వే ఉద్యోగులు సస్పెండ్ అయ్యారు. రెండున్నర లక్షల మంది ఉద్యోగుల సర్వీస్ విచ్ఛిన్నం అయింది. దీక్షగా పనిచేసిన ఐదు లక్షలమంది ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్లు లభిస్తాయి.

అన్నిరైల్వే మండలాలలోనూ, రైల్వే ఉత్పత్తి కేంద్రాలలోనూ తొమ్మిదివేలమంది ఉద్యోగులు సస్పెండ్ చేయబడినట్లు అధికారుల సమాచారం తెల్పుతోంది. దవుర్జ్యానికి, విధ్వంసకాండకు, బెదరింపులకు పాల్పడ్డారని వీరిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణపై శిక్షలు పడితే వీరిని ఉద్యోగాల నుంచి బర్తరఫ్ చేస్తారు.

ప్రతిదిడుగురు రైల్వే ఉద్యోగులలోనూ ఒకరికి సర్వీసు విచ్ఛిత్తి సంభవిం[illegible] వీరు విల్వఉన్న సెలవును కోల్పోతారు. స్త్రీ సుల స్కేలు తగ్గుతుంది. రిటైర్ [illegible] తరువాత లభించే ప్రయోజనాలకు దెబ్బతగులుతుంది. ఇంక్రిమెంట్లు తేదీ వాయిదా పడుతుంది.

—:o:—

కైరోలో నిక్సన్‌కు ఘనస్వాగతం

కైరో, జూన్ 12: పశ్చిమాసియా రాజ్యాలలో పర్యటన తొలి మట్టంలో అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ నేడు ఇక్కడకు వచ్చారు. జనం హర్షధ్వానాలతో అందలు వూగుతూ ఆయనకు ఘనమైన స్వాగతం ఇచ్చారు.

కాంగ్రెసు మాజీ ఎం. ఎల్. ఎ. కు మరణ శిక్ష

జమ్ము, జూన్ 12 : హర్బన్స్ అనే ఉపాధ్యాయుడిని హత్యచేసిన నేరంపై జమ్ము కాశ్మీరు శాసన సభలోను మాజీ సభ్యుడు శ్రీ హర్‌దేశ్ కాంతడి సోదరుడు హజారా సింగ్‌కు జమ్ము సెషన్స్‌జడ్జి మరణ శిక్ష విధించారు.

1972 సార్వత్రిక ఎన్నికలలో ఒక తగాదాలో పాటశాల ఉపాధ్యాయుడిని వీరు కాల్చివేసినట్లు ప్రాసిక్యూషన్ వాదం.

కాకినాడ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు

కొరనవాడలో 158 ఇండ్లు దగ్ధం

సారవకోట, జూన్ 12: సారవకోట సమితి కొరనవాడలో అగ్నిప్రమాదం వల్ల 158 యిండ్లు దగ్ధమయినాయి. దాదాపు పూరి రెండు లక్షల రూపాయల విలువ గల ఆస్తి నష్టమయింది. కార్మిక మంత్రి శ్రీ లక్ష్మణ దాసు, సమితి అధ్యక్షులు శ్రీ ధర్మానపనాయణ ప్రమాదస్థలికి వెళ్లి సహాయ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

పెద్దాడలో 227 కుటుంబాల నిరాశ్రయం

కాకినాడ, జూన్ 12: కాకినాడ తాలూకా పెద్దాడలో జరిగిన అగ్ని ప్రమాదంలో 227 కుటుంబాల వారు నిరాశ్రయులయారు. రు. 80 వేలకు మించి ఆస్తి నష్టమైందని అంచనా. అగ్ని బాధితులకు సహాయంగా రు. 22500 మంజూరు చేశారు.

కమతం మల్లవరంలో 181 ఇండ్లు దగ్ధం

కాకినాడ, జూన్ 12: తుని తాలూకా కమతం మల్లవరం గ్రామంలో యిటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో 181 ఇండ్లు బూడిదపాలయినాయి. 395 కుటుంబాల వారు నిరాశ్రయులయారు. లక్ష రూపాయల మించి ఆస్తి నష్టమయిందని అంచనా.

అగ్ని బాధితులకు సహాయం గారు. 39500 మంజూరు చేశారు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఉస్మానియా ఆసుపత్రిలో చేరిక

హైదరాబాద్, జూన్ 12 : ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ నూతక్కి చంద్రారెడ్డిని, వైద్యుల పరిశీలనకోసం నేటి ఉదయం ఇక్కడ ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు.

పాతిపడుగుభాగంలో కొద్దిగా బాధ ఏర్పడటంతో శ్రీ రామచంద్రారెడ్డిని పరిశీలన కొరకు" హాస్పిటల్‌లో చేర్చటం జరిగిందని వైద్య సర్వీసు డైరెక్టరు డాక్టర్ ఎన్. ఆర్. వి. స్వామి. కార్డియాలజిస్ట్ డాక్టర్ పి. ఎస్. రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ రెడ్డికి కర్నూలులో స్వల్పమైన గుండెపోటుకు ఇటీవల చికిత్స చేశారు. ఆ తరువాత కిందటి శనివారం ఇక్కడికి తీసుకు వచ్చారు.

కొన్ని రోజులపాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని ఆయనకి వైద్యులు సలహా ఇచ్చారు.

రోడ్డు రవాణా సంస్థకు విడిభాగాల కొరత తీవ్రత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12 : విడిభాగాలు లభ్యం కాకపోవటంచేత రోడ్డు రవాణా సంస్థకు చెందిన వందలాది వాహనాలు తిరగకుండా ఉన్నాయి అనీ, ఒకవేళ విడి భాగాలు లభించినా వాటి ధర నాలుగు రెట్లు పెరిగిందనీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ పి. నరసింహారావు నిన్న అన్నారు.

ఇంధనం పరిస్థితి నిరుత్సాహకరంగా లేదు. విపరీతమైన ధరలున్న స్పేర్లు లభిస్తున్నాయి. అయితే బాటరీలు, స్ప్రింగులు, డైనమోలు వంటి విడిభాగాలు లోటు బాగా ఉన్నది. ఈ లోటు దేశవ్యాప్తంగా ఉంది. రోడ్డు రవాణా సంస్థకు చెందిన మెకానికల్ ఇంజినీరులు, డిపో మేనేజర్లకు బహిరంగ మార్కెట్లలో విడిభాగాలను కొని వాహనాలకు అమర్చడానికి అధికారాలు యిచ్చినట్లు కూడా రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు వివరించారు.

ప్రయాణీకులకు ఎక్కువ సౌకర్యాలు కలుగజేయడానికి తమ సంస్థ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అంతర నగరాలలో ప్రయాణీకులకు క్యూ పద్ధతిని ఖచ్చితంగా అమలుజేయనున్నట్లు, ఆయన అన్నారు.

మొదట్లో యీ సంవత్సరపు బడ్జెట్‌లో రోడ్డు రవాణా సంస్థ 289.80 లక్షల రూపాయల లాభాలను ఆర్జించగలదని అంచనా వేశారు. అయితే విడిభాగాల ధరలు విపరీతంగా పెరిగిపోవటం, నూనె ధరలు విపరీతంగా పెరగటం, ఉద్యోగుల భత్యాలు పెరగటం కారణం చేత 2.89 కోట్ల లాభం 89.80 లక్షల లోటుగా తయారయిందని ఆయన అన్నారు. స్పేర్లుల ధరలను కూడా లెక్కలోకి తీసుకుంటే మరో 80 లక్షల లోటు ఉంటుందనీ, వివరాలు యీ సంవత్సరంలో మొత్తం లోటు 190 లక్షలు ఉంటుందనీ ఆయన అన్నారు.

—:o:—

ఫెర్నాండెజ్‌పై నిషేధాజ్ఞలు

పాట్నా, జూన్ 12 : అఖిలభారత సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు జార్జి ఫెర్నాండెజ్ నేడు విమానంలో యిక్కడికురాగానే ఆయన పాట్నాలో అడుగుపెట్టరాదన్న నిషేధాజ్ఞను సబ్‌డివిజన్ ఆఫీసరు అందజేశారని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ తివారీ అన్నారు.

శ్రీ ఫెర్నాండెజను అధికారులు బలవంతంగా విమానం ఎక్కించి ఢిల్లీకి పంపారని శ్రీ తివారీ విలేకరులతో అన్నారు.

నౌకలు, విమానాలు, ఉపగ్రహాలు, 4 వేల సిబ్బందితో వాతావరణ, పరిశోధన

జెనీవా, జూన్ 12 : వాతావరణం గురించి పెద్ద యెత్తున అంతర్జాతీయ స్థాయిలో శాస్త్రీయ పరిశోధన ప్రారంభించడానికి నౌకలు ఉపగ్రహాలు, విమానాలు నాలుగు వేలమంది సిబ్బంది నిన్న సమాయత్తం కావడం జరిగింది. ఈ పరిశోధన జూన్ 15న ప్రారంభమయి 100 రోజులపాటు జరుగుతుంది. 72 దేశాలకు చెందినవారు ఇందులో పాల్గొంటున్నారు. ఈ పరిశోధనవల్ల వాతావరణంలో మార్పుల గురించి వాతావరణ శాస్త్రవేత్తలు రెండు మూడు వారాలు ముందుగా తెలుసుకోడానికి వీలవుతుంది. సమితికి చెందిన ప్రపంచ వాతావరణ పరిశోధన సంస్థ ఈ పథకాన్ని చేబట్టింది.

పరిశోధన కార్యక్రమములో 40 నౌకలు 13 విమానాలు, అమెరికా, రష్యా ఉపగ్రహాలు పాల్గొంటున్నాయి. శాంతియుత ప్రయోజనాల కోసం యిన్ని నౌకలు ఒక చోట చేరడం యిదే మొదటిసారి.

—:o:—

బీహారు శాసనసభ ముందు ధార్నా : 25 మంది అరెస్టు

పాట్నా, జూన్ 12 : బీహారు శాసనసభ రద్దు కోసం, నిన్న మూడవ రోజుగా శాసన సభ ముందు జరిపిన ధార్నా సందర్భంగా చాత్ర సంఘర్ష్ సమితికి చెందిన 25 మంది వలంటీర్లు అరెస్టయినారు

నిన్న ధారణకు మధిపుర యువజన కాంగ్రెసు కార్యదర్శి నాయకత్వం వహించారు. ఈ

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ బ. అష్టమి:
1974 వ సం జూన్ 13 గురువారం
గురు: బ. అష్టమి: సా. 7.53 పూర్వాభాద్ర: సా. 5.16, వర్జ్యం: రా. 3.27 మొదలు 5.09 వరకు.

1974 వ సం. జూన్ 14 శుక్రవారం
బుధ: బ. నవమి రా. 8 38, ఉత్తరాభాద్ర సా.6.44, వర్జ్యం: లేదు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఓరులేయని యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి పేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ బహుళ అష్టమి: గురువారం

అవినీతి ఆరోపణలు

—:o:—

పశ్చిమ బెంగాలు మంత్రి వర్గంలో అయిదుగురు అవినీతి పాలయ్యారని భారత కమ్యూనిస్టు పార్టీకి సన్నిహితంగా ఉండేకొందరు కాంగ్రెసు సభ్యులు ఆరోపించారు. వీరి ఆరోపణ ఫలితంగానే కావచ్చు ఈ మంత్రుల నడవడిని విచారించటానికి తాము ఏర్పాట్లు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరాయ్ ప్రకటించారు. విచారణ జరుపటానికి "కేంద్రం" ఒక రిటయిరయిన జడ్జీ పేరు సూచిస్తామని తమకి చెప్పినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఆయన ఇంతటితో ఆగక ఆరోపణలు జూన్ 16 వ తేదీ లోపల చేరాలని కూడా అన్నారు. నిరాధారమయిన ఆరోపణలు చేసేవారు ఎవరూ తప్పించుకుని పోకుండా చట్టాలు తయారు కావాలని శ్రీ రాయ్ అన్నారు. ఇందుకు తగిన శాసనం ముసాయిదా ఒకటి తయారుచేసి కేంద్ర న్యాయ శాఖ మంత్రికి పంపుతామని ఆయన అన్నారు. పరిస్థితులు ఈ స్థాయిని చేరుకున్న తరువాత మొదట అరోపణలని చేసిన కాంగ్రెసువారే విచారణ జరుగనవసరం లేదనుకుంటున్నారని కొన్ని వార్తలు సూచిస్తున్నాయి ప్రదేశ్ కాంగ్రెసు కార్య వర్గ సమావేశం ఒకటి ఏర్పరచి ముఖ్యమంత్రి తీసుకున్న చర్యలని చర్చించటానికి వీరు ప్రయత్నిస్తున్నారుట. గడువు తేదీ, జూన్ 16 లోపల ఆరోపణలు ఏవీ ముఖ్య మంత్రిదాకావెళ్లకుండాఉండేందుకు ఈ వర్గంవారు కృషిచేస్తున్నారట. భారత కమ్యూనిస్టుపార్టీవారికి ఈ వ్యవహారం ఎంతో అసంతృప్తి కలిగిస్తున్నట్లు తెలుస్తోంది. పురోగమన వాదులు కొందరు విచారణ వలన దెబ్బతినవచ్చునని వీరు భయపడుతున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి వీరికి ఇష్టంలేని పనికి పూనుకుంటారో, పూనుకోనరో చెప్పటం కష్టం. మొత్తంమీద ఇదంతా చల్లబడిపోయి త్వరలో సామాన్య ప్రజలు ఈ వ్యవహారాన్ని మరిచిపోవటం జరుగవచ్చు. భారత దేశంలో ఇంతకి ముందు కొందరు ప్రముఖులు అవినీతి ఆరోపణలకి గురి అయి విచారణని ఎదుర్కొనవలసి వచ్చింది. విచారణలఫలితంగా వారికి కొంత చెడ్డ పేరు కూడా వచ్చింది. అంత మాత్రాన వారికి కలిగిన పెద్ద నష్టం ఏమీ కనిపించదు. ఒకప్పుడు రాజీనామా చెయ్యవలసివచ్చినవారే తిరిగి పెద్ద పదవులని అలంకరిస్తున్నారు.

బీహార్ అసెంబ్లీ రద్దుకు ఉద్యమం విరమణ: జయప్రకాశ్‌కు గవర్నర్ విజ్ఞప్తి

పాట్నా, జూన్ 12 : శాసనసభ రద్దుకై ఆందోళన ఉపసంహరించుకొనవలసిందని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయన్‌కు నిన్న విజ్ఞప్తి చేశారు. ఈ ఆందోళన చివరకు దాని అంతట అదే సమసిపోతుందని కూడా ఆయన అన్నారు.

శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి కృతజ్ఞత తెలిపే తీర్మానంపై నాలుగు రోజులపాటు జరిగిన చర్చకు శ్రీ గఫూర్ ప్రత్యుత్తరమిస్తూ మొత్తం 318 మంది శాసనసభ్యులలో 20 మంది మాత్రమే రాజీనామా చేయడాన్ని బట్టి, ఆందోళనకారుల కోరికకు ప్రజల మద్దతు లభించలేదని స్పష్టమవుతోందన్నారు.

ప్రజలలోను, విద్యార్థులలోను, అత్యధిక సంఖ్యాకులు ఈ కోరికను వ్యతిరేకిస్తున్నారు. "స్వాతంత్ర్యోద్యమంలో శ్రీ నారాయన్ సంపాదించుకున్న ప్రతిష్ట యావత్తు ఈ ఆందోళనకు నాయకత్వం వహించడం వల్ల తుడిచిపెట్టుకొనిపోయింది. ఈ ఉద్యమం వెనుక ఎలాంటివారు ఉన్నారో బహుశా శ్రీ నారాయన్‌కు తెలిసి ఉండదు" అని కూడా శ్రీ గఫూర్ అన్నారు.

హరిజనుల వంటి బలహీనవర్గాలకు చెందిన శాసనసభ్యులను రాజీనామా చేయవలసిందిగా భయపెడుతున్నారని, మాజీ సోషలిస్టు మంత్రి శ్రీ కపిలదేవ్‌సింగ్‌ను కత్తితో బెదరించి రాజీనామా చేయవలసిందని కోరారనీ, అలాంటప్పటి ఆయన లొంగలేదనీ ముఖ్యమంత్రి చెప్పారు. "ఇలాంటి బెదరింపులను మనం చూస్తూ వూరుకొనవలసిందేనా?" అని శ్రీ గఫూర్ ప్రశ్నించారు.

ఈ విద్యార్థి ఆందోళనకారులని పిలువబడుతున్నవారు చేస్తున్న ఆగడం శ్రీ నారాయణకు తెలియదని ముఖ్యమంత్రి అన్నారు "వారు పండులకు పూలహారాలు వేసి, వాటి అబ్దుల్ గఫూర్ అని వ్రాసి ఉన్న అట్టలు తగిలించి వూరేగింపు జరిపారు. నేను ముసిలందు కాబట్టి, మతకల్లోలాలను రెచ్చగొట్టాలని వారు సంకల్పించారు. కాని ప్రజలు వారి ఎత్తులను గ్రహించి, రెచ్చిపోలేదు. ఈ ఉద్యమం కొనసాగితే భారతదేశం చిన్నాభిన్నం అవుతుంది. ఆందోళనను విరమించి, శాసన సభ రద్దు కావాలన్న తమ కోరికను శ్రీ జయప్రకాశ్ ఉపసంహరించుకుంటే అవినీతి నిర్మూలనలోనూ, ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యల పరిష్కారంలోనూ మేము ఆయనతో సహకరిస్తాం" అని కూడా శ్రీ గఫూర్ అన్నారు.

ఆరుగురు వేద పండితులకు సత్కారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 12 : వేదపండితుల సత్కార పథకం క్రింద 1973—74 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ క్రింది ఆరుగురు పండితులను ఎన్నిక చేసింది:

శ్రీ పాముకుపాటి లక్ష్మీనరసింహశాస్త్రి బాపట్ల, శ్రీ విష్ణుభట్ల రామచంద్ర ఘనాపాటి దేవల్లె, శ్రీ ఈమని రామకృష్ణ ఘనాపాటి కొత్తపేట, శ్రీ విష్ణుభట్ల సత్యనారాయణ ఘనాపాటి బల్లారి, శ్రీ పంగలరామమూర్తి ఘనాపాటి వైదాన—ప్రకాశంజిల్లా, శ్రీ ఘనాపాటి సుబ్బాస్వామి అయ్యంగార్, తిరుపతి.

వీరి సత్కార సభ జూన్ 15న ఉదయం 11.30 గంటలకు రాజభవన్‌లో జరుగుతుంది. ఈ పండితులకు ఒక్కొక్కరికి రు. 1116 రొక్కం, ఒక శాలువ, సర్టిఫికేట్ ఇస్తారు.

షెడ్యూల్ వర్గాలకు 30 వౌకద కాణాలు

హైదరాబాదు, జూన్ 12 : హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలలో షెడ్యూల్ కులాల, తరగతులు తదితర బలహీన వర్గాలకు పేద సరళవరాశాల నుంతవరకు 30 సరస ధరల దుకాణాలు కేటాయించింది.

బంగారు వారాలకు స్వయం ఉపాధికల్పన పథకాలను అమలు చేయటంలో పారిశ్రామిక శాఖ కృషి చేసింది. సిండికేట్ బ్యాంకు, కెనరా బ్యాంక్, నేషనల్ బ్యాంకు లూ పథకాల అమలుకు ఆర్థిక సహాయం చేశాయి.

బీహార్‌లో ఎలాంటి పరిస్థితినయినా ఎదుర్కొనడానికి కేంద్రం కృతనిశ్చయం

పాట్నా, జూన్ 12: బీహార్ రాజకీయ పరిస్థితిలోని ప్రస్తుత సమస్యను అధిగమించడానికి ఎలాంటి సూచన అయినా శ్రీ జయప్రకాశ్‌నారాయణనుంచే రావాలని కేంద్ర నాయకులు భావిస్తున్నారు. రాష్ట్ర శాసన సభను రద్దు చేయాలన్న ప్రతిపక్షాల ఆందోళనకు శ్రీ జయప్రకాశ్ నాయకత్వం వహించారు. అయితే ఎలాంటి సవాలయినా ఎదుర్కొనాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. అంతేకాని శ్రీ జయప్రకాశ్‌తో ఇప్పుడు సంప్రదింపులు జరిపే ఉద్దేశం కేంద్రానికి ఎంతమాత్రం లేదు.

బీహార్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సీతారాం కేసరి గత రెండు రోజులలోను కేంద్ర నాయకులతో చర్చలు జరిపిన అనంతరం ఈపరిస్థితిఆవిర్భవించినట్లుకనిపిస్తోంది.ఆయన నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలిసికొని రాష్ట్రంలోని పరిణామాలను వివరించారు.

శ్రీ జయప్రకాశ్ జూన్ 5 వ తేదీ నాటి ప్రసంగంలో ప్రధానిని, కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శించడమే గాక, ఆందోళనకు దళవారీ కార్యక్రమాన్ని ప్రకటించడం వల్ల ఆయనతో చర్చలు జరపడం వల్ల, ప్రయోజనం ఏమీ ఉండదని కేంద్ర నాయకులు భావిస్తున్నారు. ఆందోళన చాలా కాలం నిలబడలేదని కేంద్ర నాయకులు రాష్ట్ర నాయకులు కూడా భావిస్తున్నారు. ఆందోళనను సమర్థిస్తున్న ప్రతిపక్షాలలో రాష్ట్ర శాసనసభనుంచి రాజీనామా ఇచ్చే సమస్య పై అప్పుడే విబేదాలు ఏర్పడ్డాయి. తాము ఆదేశించిన ప్రకారం శాసన సభ్యత్వానికి రాజీనామా ఇవ్వనందుకు తమ పార్టీ శాసనసభ్యుల పై జనసంఘం ఇదివరకే క్రమశిక్షణ చర్య తీసుకుంది. సంయుక్త సోషలిస్టు, సంస్థాకాంగ్రెస్ పార్టీలలో భిన్నాభిప్రాయాలున్నాయి.

జనసంఘం మినహా కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలలో విబేదాలు కాంగ్రెస్ పార్టీకి వరంగా వచ్చాయి. ఒత్తిడి పై రాజీనామా చేసేదిలేదని శాసనసభ రద్దుకు ప్రత్యామ్నాయం పై తమకు నచ్చజెపితే తప్ప రాజీనామా చేయబోనని మాజీ ముఖ్యమంత్రి శ్రీ బి. డి. మండల్ ప్రకటించారు. ఈ ప్రత్యామ్నాయ మేమి శ్రీ జయప్రకాశ్ ఇంతవరకు తెలుపలేదు.

ఆచార్య వినోబాభావే, దాదా ధర్మాధికారి చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే బీహార్ శాసన సభ రద్దుపై సర్వోదయ నాయకులలో కూడా కనీసం రెండు అభిప్రాయాలున్నట్లు కనిపిస్తోంది.

జూన్ 12 వ తేదీ నాటికి శాసనసభ్యులు రాజీనామా చేయకపోతే, వారు దాని ఫలితాలను ఎదుర్కోవలసి వుంటుందని శ్రీ జయప్రకాశ్ జూన్ 5 న ప్రకటించారు. ఈ గడువుకు ఇక ఒక్క రోజు మాత్రమే వ్యవధి ఉంది. అయితే గత వారంలో మాదిరిగా పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కోగలదనీ దీనిని గురించి ఆందోళన చెందనవసరం లేదనీ కాంగ్రెస్ వాదులు భావిస్తున్నారు.

అయితే శ్రీ జయప్రకాశ్, శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ మధ్య చర్చలు జరగగలవని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులలో ఒక వర్గం ఆశిస్తోంది. కాని ఇప్పుడు వారు జూన్ 18 న ఆచార్య భావే ఏర్పాటు చేసిన సర్వోదయ కార్యకర్తల సమావేశంపై ఆశలు పెట్టుకున్నారు.

స్వాతంత్ర్య పోరాటం నాటి నుంచీ శ్రీ జయప్రకాశ్‌పట్ల ఎంతో గౌరవం గల శ్రీ సీతారాం కేసరికి నేడు శ్రీ జయప్రకాశ్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీని నడిపించవలసిన బాధ్యత ఏర్పడింది. శాసనసభను రద్దుచేస్తే గందరగోళ పరిస్థితి ఏర్పడగలదనీ, అందువల్ల ఈ కోర్కెను అమోదించే ప్రశ్న లేదని శ్రీ కేసరి మంత్రికివెప్పారని అనుకుంటున్నారు.

కడుపులో కత్తులు, ముళ్లతీగ, రాళ్లు

నాక్‌భాట్, జూన్ 12: నాక్‌భాట్ ఆసుపత్రిలో ఒక వ్యక్తి కడుపునకు శస్త్ర చికిత్స చేసి, రెండు కత్తులు, 8 తుపాకి గుళ్లు, 36 గ్రాముల ముళ్ల తీగ, కార్డు విడిభాగాలు, కొద్దిగా చిల్లర, రాళ్లు, ఇనుకను వైద్యులు బయటకు తీశారు. ఈ శస్త్ర చికిత్సకు ఐదు గంటలుపట్టింది. ఈ విషయాన్ని మరుసేనియా దినపత్రిక నిన్న ప్రచురించింది. ఈ వ్యక్తికి మతి సరిగా లేదట. ఈతడు ఉత్తర మారిటేనియాలో అటార్‌కు చెందినవాడు.

కల్తీనూనె అమ్మకం: 3 నెలలు కఠినశిక్ష

విజయవాడ, జూన్ 12: కల్తీ చేసిన నూనె అమ్మినందుకు చాంటి వెంకటేశ్వర్లు, అనే వ్యాపారికి విజయవాడ, నాలుగవ అదనపు జుడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎం. సుబ్బారెడ్డి మొన్న మూడు నెలలు కటినశిక్షరు. 3 వేలు జరిమానా విధించారు. మునిసిపల్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. హనుమంతరావు ఈ కేసు పెట్టారు.

త్రివేండ్రం, జూన్ 12 : కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ మాస్కోలో నెలరోజులు విశ్రాంతి తీసుకుని, చికిత్స పొందడానికి జూన్ 14న యిక్కడ నుంచి బయలు దేరుతున్నారు.

అంతర్జాతీయ ద్రవ్య సంస్కరణల ఒప్పందం ఆమోదానికి వర్ధమానదేశాల షరతలు

వాషింగ్టన్, జూన్ 12 : వర్ధమానదేశాలకు వాస్తవికమయిన సాధన సంపత్తిని బదలాయించే అవసరాన్ని అంగీకరించినట్లయితేనే అంతర్జాతీయ ద్రవ్య సంస్కరణ ఒప్పందాన్ని తాము ఆమోదించగలమని అంతర్జాతీయ ద్రవ్యనిధిలో సభ్యత్వంగల వర్ధమాన దేశాలు స్పష్టం చేశాయి.

ద్రవ్యనిధిలోని 100 వర్ధమానదేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 24 దేశాల బృందం పై విషయాన్ని 20 పారిశ్రామిక దేశాల ఆర్థిక మంత్రుల సంఘానికి తెలియజేశాయి.

24 దేశాల బృందం మంగళవారం నాడు ఒక ప్రకటన జారీ చేస్తూ ప్రత్యేక ద్రవ్య వినియోగ హక్కుల కేటాయింపునకు వర్ధమానదేశాల అభివృద్ధి పెట్టుబడి అవసరాలకు సమన్యాయం సమకూర్చనటువంటి ద్రవ్య సంస్కరణ ఒప్పందాన్ని తాము ఆమోదించబోమని పేర్కొన్నది. ద్రవ్య సంస్కరణల ఒప్పందాన్ని ఆమోదించడానికి ఈ బృందం మరికొన్నిషరతులను కూడాపెట్టింది.

ఇదిలావుండగా 20 దేశాల ఆర్థికమంత్రుల సంఘం ప్రపంచ ద్రవ్యవ్యవస్థ సంస్కరణపై తుది ఘట్టం చర్చలను నేడక్కడ ప్రారంభించింది. ద్రవ్యవిధానం భావి స్వరూపం గురించి కొత్త నిర్ణయాలు తీసుకునే బాధ్యతను అంతర్జాతీయ ద్రవ్యనిధివారు ఈ సంఘానికి అప్పగించారు. సంఘం గత రెండేళ్లుగా ఈ కృషిలో నిమగ్నమయివున్నది.

విశాఖపట్నంలో సిటీబస్ ప్రమాదం: 22 మందికి గాయాలు

విశాఖపట్నం, జూన్ 12 : రామకృష్ణ మిషన్ నమీపంలో నిన్న రాత్రి ఒక సిటీ బస్సు రోడ్డు ప్రక్కనున్న గోడను ఢీకొనడంతో 7గురు స్త్రీలు సహా 22 మంది గాయపడ్డారు. ఇందులో 8 మంది పరిస్థితి విషమంగా వున్నది. తీవ్రంగా గాయపడిన వారిలో నల్గురిని ఆసుపత్రిలోచేర్చారు. (స్వ.వి)

—:o:—

న్యూఢిల్లీ, జూన్ 12 : శ్రీలంక విదేశాంగ వ్యవహారాలు, రక్షణ వ్యవహారాల శాఖల కార్యదర్శి శ్రీ డబ్ల్యు. ఎం. టి. జయసింగే నిన్న ఇక్కడికి వచ్చారు. భారత్ ప్రభుత్వాధికార్లతో ఆయన చర్చలు జరుపుతారు.

గుంపుల అదుపుకై కొత్తరకం ఆయుధం తయారీ ప్రయత్నం

న్యూఢిల్లీ, జూన్ 12 : దొమ్మీలనుఅదుపు చేయడానికి, చంపడానికి ఉపకరించని ఆయుధాలను రూపొందించే అవకాశాన్ని దేశీయాంగ శాఖ అన్వేషిస్తున్నది. ఇవి ప్రాణ నష్టాన్ని నివారిస్తాయి లేదా కనీసస్థాయికి తగ్గిస్తాయి. అదే సమయంలో అరాచక మూకలను చెదరగొట్టడానికి శక్తివంతంగా ఉపకరిస్తాయి అని దేశీయాంగమంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ కాంగ్రెసు పార్లమెంట్ సభ్యుడు శ్రీ డి. డి. దేశాయ్‌కి ఒక లేఖలో తెలిపారు.

పశ్చిమ జర్మనీలో గుంపులను అదుపు చేయడానికి ప్రయోగించే ప్లాస్టిక్ తూటాలను గురించి తెలుపుతూ శ్రీ దీక్షిత్ పై సమాధానం వ్రాశారు. ఈ తూటా మనిషిని చంపదు. తాత్కాలికంగా అశక్తుడ్ని చేస్తుంది.

వెండి, బంగారం ధరలు

జూన్ 12 :

బొంబాయి మార్కెట్		
వెండి రెడీ	రు.	1178 00
బంగారం	రు.	507—00
కలకత్తా మార్కెట్		
వెండి రెడీ	రు.	1145—00
హైదరాబాద్ మార్కెట్		
వెండి ధర 1 కిలో	రు.	1140 -00
10 గ్రాములు	రు.	12--00

రాజీనామా చేస్తానని కిసింగర్ బెదిరింపు

సాల్జ్‌బర్గ్, ఆస్ట్రియా, జూన్ 12: వాటర్‌గేట్ ఉదంతానికి సంబంధించి వాషింగ్టన్‌లో సంభాషణలు రహస్యంగా వినడంతో తమకు ప్రత్యక్షంగా సంబంధం వున్నదన్న ఆరోపణపై వార్తలు కొనసాగితే తాము తమ పదవికి రాజీనామా యిస్తామని అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ కిసింగర్ నిన్న హెచ్చరికి చేశారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో ఆవేశంతో మాట్లాడుతూ, పరిస్థితులు మారకపోతే తాము ప్రజల విశ్వాసాన్ని కాపాడుకోలేమని, ప్రపంచంలో అమెరికా ప్రతిష్ట దెబ్బతింటుందని ఆయన అన్నారు.

అధ్యక్షుడు నిక్సన్‌కు తాము తమ అభిప్రాయాలు తెలిపామని ఆయన చెప్పారు. అయితే తనకు అప్రతిష్ట కల గజేసే విమర్శలు కొనసాగితే తాము రాజీనామా చేస్తామని ఆయనతో చెప్పలేదని, తొలిసారిగా తాను విలేఖరులతో యీ విషయం చెబుతున్నామని డాక్టర్ కిసింగర్ పేర్కొన్నారు.

నటినుంచి పశ్చిమాసియాలో పర్యటనకు నన్నాహం నిమిత్తం అధ్యక్షుడు నిక్సన్‌తో కలసి ఆయన యిక్కడ వున్నారు.

డాక్టర్ కిసింగర్ అంత కోపంగా, నిస్పృహతో, దాదాపు కన్నీళ్లతో మాట్లాడడం విలేఖరులు ఎన్నడూ చూడలేదు. ఇక్కడ విలేఖరులు అడిగిన ప్రశ్నలకు గంటసేపు పైగా ఆయన సమాధానాలు చెప్పారు.

సెనెట్ విదేశ సంబంధాల సంఘానికి సరఫరా చేయబడిన సమాచారాన్ని అపార్థం చేసుకోవడం జరిగిందని, మరొక సంఘం దొంగతనంగా దానిని విడుదల చేస్తున్నదని డాక్టర్ కిసింగర్ చెప్పారు. ఆ సంఘం పేరు ఆయన చెప్పలేదు.

"కళ్యాణ వైభవము"

నిన్న ఉదయం ఆబట్స్‌బరీ భవనం పదివేలమంది అతిథులతో అలరారింది. వేనుపదయం ఎనిమిది గంటలకల్లా అక్కడికి వెళ్ళాను. అప్పటికే వెయ్యిమంది గుమికూడి యున్నారు.

రకరకాల కార్డు, వివిధ రంగాల మనుష్యులు వేల సంఖ్యలో ఏతెంచి కళ్యాణ మంటపం కళకళలాడింది.

పరిగా పదకొండుగంటల వలబై ఎనిమిది నిమిషాలకు శుభాగ్యవతి. అక్కినేని కాగనుశీల మెడలో చిరంజీవి. అమరాలు సత్యభూషణరావు మంగళసూత్రధారణ చేశారు.

దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమకు చెందిన అతిరథ మహారథులు, తారామణులు వచ్చి నూతన దంపతులకు శుభాశీస్సులు అందించారు.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్, మాజీ ఉపధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్, మరెందరో ప్రముఖ వ్యక్తులు ఆ శుభాకాంక్షలపై అక్షింతలు చల్లారు.

పెండ్లికి వచ్చినవా రందరూ షడ్రసోపేతమైన విందును ఆరగించి, తృప్తిగా వెళ్ళారు. పదివేలమందికి భోజనం వడ్డన జరిగింది.

నేను మదరాసులో ఎన్నెన్నో పెళ్ళిళ్లు చూశాను. కాని అక్కినేని నాగేశ్వరరావు కుమార్తె పెండ్లి వచ్చినంతమందిని మాడలేదు. ఇటీవల ఇంత ఘనంగా వైభవంగా జరిగిన పెండ్లి యిదేనేమో అనించింది.

వివాహానికి విచ్చేసిన ప్రతివ్యక్తినీ నాగేశ్వరరావుగారు, పి. ఎ. సి సుబ్బారావుగారు సాదరంగా పలకరించి, ఆదరంగా ఆహ్వానించారు.

పశ్చిమ కనుమల ప్రాంతం అభివృద్ధికి సమగ్ర పరిశీలన

బొంబాయి, జూన్ 12 : పశ్చిమ కనుమల ప్రాంత సమగ్ర అభివృద్ధికై ఆ ప్రాంతంలో సాంకేతిక ఆర్థిక సమగ్ర పరిశీలన జరుపాలని పరిశీలక సంఘం సిఫార్సు చేసింది. నీటి పారుదల, విద్యుత్, గనులు, పారిశ్రామిక అభివృద్ధి, రవాణాతపాలా సౌకర్యాలు మొదలైన వాటిపై సమగ్ర పరిశీలన జరుగాలని యీ సంఘం సిఫార్సు చేసింది.

పశ్చిమ కనుమల ప్రాంతం అభివృద్ధి పరిశీలక సంఘంలో మహారాష్ట్ర, కర్నాటక, కేరళ, తమిళనాడు, గోవా, ప్రణాళికాసంఘాల ప్రతినిధులున్నారు.

ఈ సంఘం సమావేశం నిన్న జరిగింది.

పశ్చిమ కనుమల ప్రాంతం అభివృద్ధికి మొదట్లో 20 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు ఒక ప్రకటనలో యీ సంఘం పేర్కొన్నది.

—:o:—

